

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 21 | జులై | 2024 ◆ పేజీలు : 7


## లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 20, ప్రజాజ్యోతి:*

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటి మట్టం శనివారం సాయంత్రం 4 గంటలకు 34.90 అడుగులకు చేరినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం నుండి 5 లక్షల 89 వేల 743 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని చెప్పారు. ఏదేని అత్యవసర సేవలకు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భారీ వర్షాలు, గోదావరి వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసర సేవలకు కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొత్తగూడెం కలెక్టరేట్ కంట్రోల్ రూం నెం. 08744-241950, వాట్సప్ నెంబరు 9392919743,కు మెసేజి కానీ వీడియో ద్వారా సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

◆ చిరు వ్యాపారులకు గుట్టుగా డొమెస్టిక్ సిలిండర్ల విక్రయాలు ◆ స్థానిక ఏజెన్సీల సహాయంతో రెచ్చిపోతున్న దగాకోరులు ◆ వంట గ్యాస్ సరఫరా లో ఇష్టారాజ్యం ◆ ఆగని అక్రమ గ్యాస్ రీ ఫీలింగ్ దందా.. ◆ కేజీ రూ. 120 పై మాటే... ◆ ఆ.. అధికారి పాత్ర పై.. అనుమానాలు ఎన్నో..? ◆ ఏజెన్సీల దందా ఇంతింత కాదయా..!



# అక్రమ దందా...
# అడ్డుకునేదుండా..?

2 లో..

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా అమలు చేస్తున్న రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం సబ్ డివిజన్ పరిధిలోని కొందరికే పరిమితమవుతుంది. కొందరు అధికారుల పర్యవేక్షణ లోపంతో నిరుపేదలకు ఎప్పటి మాదిరిగా వంటగ్యాస్ భారంగా తయారైంది. మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కానీ దీనినే తమ వ్యాపార ప్రయోజనాలకోసం వినియోగిస్తూ పట్టణంలోని కొందరూ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమాల పర్వానికి తెరలేపుతున్నారు. వ్యాపారుల కనుసన్న లోనే అక్రమ దందా జోరుగా సాగుతోంది. మణుగూరు పట్టణం నుంచి, పల్లెల వరకు సిలిండర్లు నల్లబజారుకు తరలుతున్నాయి. సబ్ డివిజన్ పరిధిలోని జరుగుతున్న అక్రమ గ్యాస్ దందాపై ప్రజాజ్యోతి పత్రిక గత రెండు రోజుల నుండి వరుస కథనాలు ప్రచురిస్తున్న అక్రమార్కులతో పాటు అధికారులలో కూడా చలనం కనిపించడం లేదు.

◆ మణుగూరు టౌన్, ప్రజాజ్యోతి

సివిల్స్ లో తెలంగాణ జెండా ఎగరేయాలి..

"రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం" తో సివిల్స్ ఆశావహులకు చేయూత...

వినూత్న పథకాన్ని ప్రారంభించిన సీఎం ఎ.రేవంత్ రెడ్డి..

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..

సివిల్స్ ఆశావహులకు ప్రోత్సాహక పథకం.. ప్రారంభించడంపై పలువురి హర్షం..

## జాతీయ స్థాయి పరీక్షల్లోనూ...
# మన సత్తా చాటాలి..


*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 20, ప్రజాజ్యోతి:*

సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన తెలంగాణ అభ్యర్థులకు శుభవార్త. సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు పాసైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

మిగతా 2 లో...



## పోలీసు అధికారులు,సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు




*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జులై 20, ప్రజాజ్యోతి:*

తెలంగాణ వ్యాప్తంగా రాబోయే రెండు రోజుల్లో భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించే అన్ని ప్రదేశాలలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ ఉండాలని తెలియజేసారు. ఎగువన కురుస్తున్న అధిక వర్షాల కారణంగా

మిగతా 2 లో...

# అక్రమ దందా... అడ్డుకునే దుందా..?

మణుగూరు టౌన్, జులై 20, ప్రజాజ్యోతి:

గృహావసరాలకు ఉపయోగించే రాయితీ సిలిండర్లను వాణిజ్య వ్యాపారం కోసం వినియోగిస్తున్నారు. అంబేద్కర్ సెంటర్ నుండి మొదలు సురక్ష బస్టాండ్ వరకు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు ఫాస్ట్‌ఫుడ్, తోపుడుబండ్లు తదితరాల్లో గృహావసరాలకు వినియోగించే సిలిండర్లను వాడుతున్నారు. అధికారులు పర్యవేక్షణ కొరవడటంతో పేదలకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసే 'డొమెస్టిక్' సిలిండర్లను యథేచ్ఛగా కొందరు వ్యాపార అవసరాలకు వినియోగి స్తున్నారు. దీనిని ఓ దందాగా మార్చేసి కొన్ని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమంగా కాసులు దండుకుంటున్నారు. పేదల సిలిండర్ల మార్పిడి తంతును అక్రమంగా నిర్వహిస్తున్నారు. ఇక కొన్ని గ్యాస్ ఏజెన్సీల్లో ఒక్కో సిలిండర్ పై అదనంగా డబ్బులు వసూలు చేస్తూ సబ్సిడీ గ్యాస్ ను పక్క దారిపట్టిస్తూ అక్రమ దందా సాగిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లలో గృహఅవసరాలకు వినియోగించే సిలిండర్లను దొంగచాటున వినియోగిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండిపడటంతో పాటు కొందరు ఏజెన్సీదారు లకు తెర చాటున ఇదొక వ్యాపారంగా మారిందని అంటున్నారు.

## చిరు వ్యాపారులకు గుట్టుగా డొమెస్టిక్ సిలిండర్ల విక్రయాలు...

పట్టణానికి చెందిన కొందరు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు చిరు వ్యాపారులకు గుట్టుగా డొమెస్టిక్ సిలిండర్ల విక్రయాలు జరిపి తమ వ్యాపారాన్ని చక్కబెట్టుకుంటున్నారు. దీంతో డొమెస్టిక్ సిలిండర్ల విక్రయాలు దళారులకు కాసులు కురిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో కమర్షియల్ సిలిండర్ల ధరలు భారీగా పెరగడంతో గృహ వినియోగదారులు వినియోగించే సిలిండర్ల బ్లాక్ మార్కెట్ కు దర్జాగా తరలిస్తున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లోని కూడళ్లలో నిర్వహించే టిఫిన్, టీ సెంటర్ నిర్వాహకులు, చిరు హోటళ్లలకు గుట్టు చప్పుడుగా సరఫరా చేస్తున్నారు. గృహ అవసరాలకు గ్యాస్ గ్యాస్ సరఫరా చేసే సిబ్బంది దళారులతో చేతులు కలిపి అక్రమ సంపాదన కూడబెట్టుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం వంటగ్యాస్ 14.5 కేజీల సిలిండర్ ధర రూ. 952 ఉండగా, రవాణ చార్జీతో కలిసి రూ. 980 ఇస్తున్నారు. బ్లాక్ మార్కెట్ లో రూ. 1500 వరకు విక్రయాలు చేస్తున్నారు.



## స్థానిక ఏజెన్సీల సహాయంతో రెచ్చిపోతున్న దగాకోరులు

మణుగూరు పట్టణంలో అడ్డు, అదుపు లేకుండా యథేచ్ఛగా అక్రమ గ్యాస్ దందా కొనసాగుతోంది. ఇది అధికారులు అండతోనే జరుగుతుందని వాదనలు సైతం వినిపిస్తున్నాయి. జనావాసాల మధ్య నిర్భయంగా అక్రమ గ్యాస్ రిఫిల్లింగ్ చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇంట్లో గృహావసరాలకు ఉపయోగించే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ కోసం వినియోగిస్తున్నారు. పట్టణాల్లో రోడ్లమీదే వెల్డింగ్ పనులకు, హోటళ్లలో, తదితర అవసరాలకు వినియోగిస్తున్నా.. అధికారులు మాత్రం అటువైపు చూడకపోవడం ఆశ్చర్యకరం. గ్యాస్ అక్రమ దందా రోజురోజుకీ పెరుగుతోందే తప్పతగ్గడం లేదని వినియోగదారులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. దాడులు నిర్వహించి అక్రమంగా వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాల్సిన పౌర సరఫరాల అధికారులు ఈ విషయాన్ని 'మామూలు'గా తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

## ఆగని అక్రమ గ్యాస్ రీ ఫీలింగ్

## దందా..

పట్టణ కేంద్రంలో చేపల మార్కెట్, సురక్ష బస్టాండ్, సమితి సింగారం ఏరియాలో సబ్సిడీ గ్యాస్ రీ ఫిల్లింగ్ దందా జోరుగా సాగుతోంది. జనావాసాల నడుమ అక్రమదందా నడుస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కేజీ గ్యాస్ రూ.125 లకు చొప్పున విక్రయిస్తున్నారు. ఒక్కో సిలిండర్లో 2నుంచి 3 కేజీల గ్యాస్ నింపుతున్నారు. ముఖ్యంగా అశ్వాపురం కేంద్రంగా నడిచే ప్రముఖ గ్యాస్ ఏజెన్సీ తో పాటు, పలు గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులు, గ్యాస్ డెలివరీ చేసే వ్యక్తులతో చేతులు కలిపి అక్రమార్జనకు తెరలేపి సబ్సిడీ గ్యాస్ పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## సబ్సిడీ పెరగడంతో.. ఇలా....

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తుండటంతో సబ్ డివిజన్ పరిధిలోని రీ ఫిల్లింగ్ దందా ఉధృతంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. గ్యాస్ తక్కువగా వినియోగించుకునే వారిని గ్యాస్ డెలివరీ బాయ్స్, ఏజెన్సీ నిర్వాహకులు గుర్తించి వారిచే గ్యాస్ బుక్ చేపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సబ్సిడీని మీరే తీసుకోండి అని వినియోగదారులకు ఆఫర్ ఇచ్చి గాలం వేస్తున్నారు. దీంతో వారి వైపు మొగ్గు చూపి గ్యాస్ బుక్ చేస్తున్నారు. ఇలా వచ్చిన గ్యాస్ సిలిండర్ ను రీ ఫిల్లింగ్, వాణిజ్య అవసరాలకు వినియోగించేవారికి రూ.1,100లకు విక్రయిస్తున్నారు. వీరి అక్రమాలపై నిఘా పెట్టి నియంత్రించాల్సిన అధికారులు ముడుపులు తీసుకుని పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా కేసులు నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఆ.. అధికారి పాత్ర పై.. అనుమానాలు ఎన్నెన్నో..?

అక్రమ దందాను అరికట్టి తనిఖీలు నిర్వహించాల్సిన ఆ అధికారి పాత్ర పై ఎన్నెన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అక్రమ దందాను ఆయనే ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు సైతం బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ గ్యాస్ పిల్లింగ్ పై నాటి అధికారులు అడపదడపా చర్యలు చేపట్టిన, నేడు అధికారి బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఏ ఒక్కసారి తనిఖీలను నిర్వహించక పోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు అక్రమ గ్యాస్ పిల్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని, గ్యాస్ ఏజెన్సీల ఆగడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

---

# జాతీయ స్థాయి పరీక్షల్లోనూ మన సత్తా చాటాలి..

(మొదటి పేజీ తరువాయి...)

శనివారం ఉదయం ప్రగతి భవన్ లో ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణకు చెందిన 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ పోరాటం జరిగిందని.. ఎందరో యువత త్యాగాల పునాదులపై సొంత రాష్ట్రం కల సాకారమైందన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు.

అలాగే తెలంగాణ యువతలో ప్రతిభకు కొరవ లేదని.. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తెలంగాణ సత్తాను చాటాలన్నారు. ముఖ్యంగా సివిల్స్ లోనూ ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సహకారంతో "రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షల్లో విజయం సాధించిన వారు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా రూ.లక్ష ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణ నుంచి సివిల్స్ లో ఎక్కువ మందికి ప్రాతినిధ్యం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2023లో సివిల్స్ విజేతలుగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన వారు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడం అభ్యర్థులకు వ్యయ ప్రయాసలతో కూడిన అంశమన్నారు. అలాంటి వారికి ఆర్థిక తోడ్పాటును అందించడం ద్వారా వారి ఇబ్బందులను కొంత దూరం చేయాలన్న మంచి లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సింగరేణి తరఫున దీన్ని చేపట్టడం అభినందించదగిన విషయమన్నారు. అదే సమయంలో ఈ ఏడాది సివిల్స్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన 40 మంది అభ్యర్థులు, ప్రస్తుతం సివిల్స్ కు సన్నద్ధం అవుతున్న వారు కూడా కార్యక్రమంలో పాల్గొనడం మంచి పరిణామమన్నారు. తెలంగాణలో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందన దానికి శనివారం ప్రారంభించిన కార్యక్రమమే గొప్ప నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ.. తాను సివిల్స్ లో చేరిన తొలినాళ్లలో ముఖ్యమంత్రిని కలవడానికి రెండేళ్ల సమయం పట్టిందని గుర్తుచేసుకున్నారు. నేడు సివిల్స్ లో విజేతలుగా నిలిచిన తెలంగాణ బిడ్డలను అభినందించేందుకు.. అలాగే సివిల్స్ రాస్తున్న యువతకు ఆర్థిక చేయూత ఇచ్చి ఆశీర్వదించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులంతా రావడం గొప్ప విషయమన్నారు. సివిల్స్ విజేతలు తమ నడవడికతో పేదలకు ఎప్పుడూ సేవకులుగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతోపన్యాసం చేస్తూ.. తాను సివిల్స్ కు ప్రిపేర్ అయ్యే సమయంలో కోచింగ్ కోసం 2 వేలు లభించక ఇబ్బంది పడ్డానని.. అలాగే రూ.50 విలువ చేసే పుస్తకం కొనుగోలుకు వారం రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఇలాంటి ఇబ్బందులను దూరం చేసి తెలంగాణ నుంచి వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించేలా ప్రోత్సహించే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంలో సింగరేణి తరఫున భాగస్వామిగా ఉండటం ఆనందకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ఈ పథకాన్ని రూపొందించినట్లు వెల్లడించారు.

## 2023లో ఎంపికైన సివిల్స్ అభ్యర్థులకు అభినందనలు.. జ్ఞాపికల బహూకరణ

2023 లో తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ కు ఎంపికైన 35 అభ్యర్థులను, ఐఎఫ్ఎస్ కు ఎంపికైన ఆరుగురిని ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రులు ఘనంగా సన్మానించారు. ఈ యువకులను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ నుండి మరింత మంది సివిల్స్ కు ప్రయత్నించాలని అటువంటి వారికి రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా చిరు చేయూత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా చాలా మంది సివిల్స్ ఆశావహుల్లో కొంత ఆర్థిక భరోసా నిస్తుందని, తమ సివిల్స్ లక్ష్యంపై దృష్టిసారించేందుకు దోహదపడుతుందన్నారు. ఇంత మంచి పథకానికి రూపకల్పన చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణు గోపాల్ రావు, ఎంపీలు రామసహాయం రఘురామ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరెం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, కె ప్రేమ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మట్టా రాగమయి, కనీసవేత నాలకమిషన్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సీఎంవో సెక్రటరీ మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పథకం విశేషాలు..

ప్రతీ ఏడాది తెలంగాణ రాష్ట్రం నుంచి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షకు 50 వేల మంది దరఖాస్తు చేసుకుంటున్నట్లు అంచనా. వీరిలో ప్రాథమిక పరీక్షలో దాదాపు 250 నుంచి 300 మంది ఉత్తీర్ణత సాధిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యుఎస్ లో అర్హులదరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు.

---

# పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు

(మొదటి పేజీ తరువాయి...)

భద్రాచలం వద్ద గోదావరి నది క్రమేపి పెరుగుతుందని, పరీవాహక ప్రాంతాల్లో నిముంపు ప్రభావిత లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇతర శాఖల సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరద నీటి ఉధృతితో రాకపోకలకు ఆటంకాలు కలుగుతున్న రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి అట్టి ప్రదేశాలలో గస్తీని ముమ్మరం చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా రోడ్లపై గుంతలు ఏర్పడి నీటితో నిండటం వలన, వాహనాల టైర్లు జారి రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని సూచించారు. విపత్తుల కాలంలో ప్రజలకు సేవలందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఆపదలో ఉన్నవారు డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజాహితార్థం పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

---

# ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఇల్లందు, జులై 20, ప్రజాజ్యోతి:



భారీ వర్షాలతో ప్రజలను ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 2, 18, 15 వార్డులలో విస్తృతంగా పర్యటించారు. వర్షపు నీరు ఎక్కడెక్కడ ఆగుతున్నాయో పరిశీలించి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో వర్షపు నీళ్ల వల్ల ఎక్కడ ఏ సమస్య వచ్చినా అధికారులకు తెలియజేయాలని సూచించారు. తమ దృష్టికి వచ్చే సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షపు నీళ్ల వల్ల ఎక్కడ ఇబ్బంది లేదని అక్కడక్కడ ఇబ్బంది ఉన్న వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, పాబోలు స్వాతి, చీమల సుజాత, సయ్యద్ ఆజాం, మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, టిపిఎస్ సతీష్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఆయా వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నష్ట నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి..





**ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు..**

**క్షేత్ర స్థాయిలో అధికారయంత్రాంగం పనిచేయాలి..**

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

*కొత్తగూడెం, జులై 20, ప్రజాజ్యోతి*

వర్షాలు, వరదలతో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి, మండలస్థాయి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో వర్షాలు, వరదలపై శనివారం సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు పొంగి అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించే పరిస్థితి ఏర్పడిందని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా వ్యవహరించాలని, మున్సిపల్ శాఖా, పంచాయతి రాజ్ శాఖలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఆస్పత్రుల్లో విద్యుత్తు, నీటి సరఫరా, పారిశుధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. రోడ్ల వెంట నీరు నిల్వకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంబాలు, వైర్లు నేలకూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన స్తంభాల స్థానాల్లో కొత్త స్తంబాలు ఏర్పాటు చేయాలనీ, ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణమే చెట్లను తొలగించాలని సూచించారు. వర్షాలకారణంగా నిర్వాసితులుగా మారిన కుటుంబాలు తదాచుకునేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని కోరారు. విద్యార్థులు రోగాలపాలు కాకుండా ప్రభుత్వ విద్యాసంస్థల ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పిల్లల తల్లిదండులతో సమావేశాలు నిర్వహిచి పరిశుభ్రతపై అవగాహనా కల్పించాలని సూచించారు. రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులకు సంబంధించి జరుగుతున్న పనులను వెంగవంతగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిలో ఆత్యవసరంగా కావాల్సిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు అందించాలని, నిధుల మంజూరుకు కృషిచేస్తానని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని, సమస్యలను అధిగమించగలుగుతాయన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, డిఎస్పీ రెహమాన్, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, పి ఆర్ ఈ ఈ ఎస్ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, విద్యుత్శాఖ డి ఈ నందయ్య, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహసీల్దార్లు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రైతులందరికీ బేషరతుగా రుణమాఫీ చేయాలి

**–వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి**

**–రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం**

*పాల్వంచ, జూలై 20, ప్రజాజ్యోతి :*



రాష్ట్రంలో వ్యవసాయ రుణం తీసుకున్న ప్రతి రైతుకి బేషరతుగా రుణమాఫీ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాధం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చంద్ర రాజేశ్వర రావు భవన్ లో జరిగిన రైతు సంఘం జిల్లా ఆఫీసు బ్యారర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్నభారీ వర్షాలకు పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి అదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకూ వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నకౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారికి కూడా రుణ మాఫీ చేయాలని, అలాగే రీషెడ్యూల్ చేసిన రుణాలకు కూడా మాఫీ వర్తింప చేయాలని కోరారు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ చెప్పిన విధంగా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి రైతన్న అప్పులు ఊబిలోకి కూరుకోకుండ కాపాడాలి అన్నారు. అంబ సత్రం భూములు సాగు చేస్తున్న రైతులకు, పోడు భూముల రైతులు అందరికీ కూడా వర్తింప చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకోవడానికి విస్తృతంగా వ్యవసాయ గిడ్డంగులని ఏర్పాటు చేయాలని, రైతుబంధు 15 ఎకరాల వరకు రైతులందరికీ వర్తింపజేయాలని, ఎరువుల ధరలు తగ్గించి రైతులను ఆదుకోవాలని కోరారు. యంత్ర లక్ష్మీ పథకాన్ని పునరుద్ధరించి రైతులందరికీ సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను తక్కువ రేటుకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రెండు లక్షల పైన రుణం ఉన్న రైతులకు ముందుగా ఎక్కువగా ఉన్నరుణం చెల్లించమనే నిభందన ఎత్తివేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఏపూరి బ్రమ్మం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల పల్లి రవికుమార్, సలిగంటి శ్రీనివాస్, జిల్లానాయకులు వీసంశెట్టి పూర్ణచంద్ర రావు, గుగులోత్ రామచందర్, సపావత్ రవికుమార్, బొల్లోజు వేణు, కోటి నాగేశ్వరావు, భానోత్ నెహ్రూ, వాడే లక్షి తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే...

**సైట్ ఆఫీస్ ఎస్ అండ్ డి సెక్షన్‌కు వెళ్లాలంటే వర్కర్లకు నరకయాతనే...**

**సమస్యలపై స్పందించని అధికారుల తీరుపై కార్మికుల ఆగ్రహం..**

*మణుగూరు టౌన్, జులై 20, ప్రజాజ్యోతి :*



ఓసి2 లో నూతనంగా నిర్మించిన సైట్ ఆఫీస్ వద్దకు వెళ్లాలంటే సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు కొండాపురం సిఎస్ పి రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర రోడ్డు సరిగ్గా లేకపోవడం వల్ల కార్మికుల ద్విచక్ర వాహనాలు జారి పడే దెబ్బలు తాకిన దాఖలాలు ఎక్కువనే ఉన్నాయనీ, వరద వస్తే రాకపోకలకు ఇబ్బంది అవుతుందన్నారు. ఇది ఇలా ఉండగా ఎస్ అండి సెక్షన్లో కార్మికులు ఇన్ అవుట్ పడి విధుల రాకపోకలకు కార్మికులు నరకయాతన పడుతున్నారు. దానికి తోడు సులభ్ కాంప్లెక్స్ వెళ్లడానికి దారి లేదు, వాటిని శుభ్రం చేయడానికి కూడా స్రావెంజర్లు లేక దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా గాని పట్టించుకోవడం లేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. త్రాగునీరుకు ఓఆర్ ప్లాంటు ఏర్పాటు లేదని కూడా చెబుతున్నారు, ఇప్పటికైనా ఓసి టు అధికారులు స్పందించి నూతన సైట్ ఆఫీసు వద్ద కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*టేకులపల్లి జూలై 20, ప్రజాజ్యోతి:*




వర్షాలు నిరంతరం కురుస్తున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టేకులపల్లి ఎస్సై పి. సురేష్ సూచించారు. శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయన్నారు. గ్రామాల్లో రైతు కరెంటు తీగలపై చెట్లు పడి ప్రమాదాలు జరగవచ్చని, లోతట్టు ప్రాంతాల్లో జలమాయం అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతు రుణమాఫీ వస్తుందని, సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి వివరాలు అడిగినప్పుడు ఎవరు వివరాలు చెప్పవద్దని కోరారు. పోలీస్ స్టేషన్ లో చట్టానికి లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. అందరు తమ తమ బాధ్యతలను స్వీకరిస్తూ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఎటువంటి సమాచారం నైనా పోలీసులకు డైల్ 100 ద్వారా సమాచారం అందించాలని కోరారు.

# గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*బూర్గంపాడు, జూలై 20, ప్రజాజ్యోతి :*

ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి సతీష్ తెలిపారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో శనివారం పర్యటించారు ఈ పర్యటనలో భాగంగా మోతే ఇరవెండి గ్రామాలలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రానున్న రెండు రోజులు వర్షాలు విస్తారంగా కృషి అవకాశం ఉన్నందున అవసరమైతేనే తప్ప బయటకి రావద్దని తెలియజేశారు ఈయనతో పాటు స్థానిక ఎస్సై రాజేష్, అదనపు ఎస్ఐ నాగబిక్షం ,సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ ఆకస్మిక పర్యటన



*బూర్గంపాడు, జూలై 20, ప్రజాజ్యోతి :*

జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళీ బూర్గంపహడ్ మండలంలో శనివారం ఆకస్మికంగా పర్యటించారు. గోదావరి వరదప్రభావిత ప్రాంతాలని పరిశీలించారు. ఇతర గ్రామపంచాయితీలలో కూడా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాన్ని దృష్టలో వుంచుకోని కార్యదర్శులు అందరూ అందుబాటులో వుండి పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ ఏవో, కొత్తగూడెం ఇంచార్జ్ డిఎల్పిఓ రమణ, మండల పంచాయతీ అధికారి సునీల్ , ఆయా పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈశ్వరమ్మ కుటుంబానికి బియ్యం సహాయం




**బూర్గంపాడు, జులై 20, ప్రజాజ్యోతి:** మండలకేంద్రమైన బూర్గంపాడులో గల అంబేద్కర్ కాలనీ చెందిన ఇనపనూరి ఈశ్వరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ కుటుంబానికి అంబేద్క ర్ కాలనీకి చెందిన ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 50కేజీల బియ్యాన్ని,ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కీర్తిశేషులు ఇనపనూరి ఈశ్వరమ్మ భర్త ముత్యం, కుమారుడు వెంకటేశ్వర్లు లకు అందజేశారు. ఈ సందర్భంగా ఏబీఆర్ యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ మన కాలనీలో ఎవరు చనిపోయిన యూత్ ఆధ్వర్యంలో బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ యూత్ కు చెందిన తోకలరవిప్రసాద్,కేసుపాకరామకృష్ణ,కనకంరాజేష్,కేసుపాక వెంకటేశ్వర్లు( మమ్మీ) ఇసంపల్లి వెంకటేశ్వర్లు నంది పాటి వెంకటేశ్వర్లు, కేసుపాక మల్లేశ్వరరావు తోకల మోహన్ రావు కేసుపాక రఘురామ్, అలవాల దుర్గా ప్రసాద్, కేసుపాక రాజేష్,గోడ్ల వెంకటేశ్వర్లు తోకల లక్ష్మణ్ కేసుపాక వంశీ,ఇసంపల్లి విక్రమ్, గండికోట వసంత్ తదితరులు పాల్గొన్నారు.<

## గ్రూప్-2 పరీక్ష వాయిదా పట్ల దేవీలాల్ హర్షం



**పాల్వంచ, జూలై 20, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమిషన్ నిర్వహించే గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయడం పట్ల భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు గుగులోత్ దేవీలాల్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగష్టు 7,8తేదీలలో జరిగే గ్రూప్ 2 పరీక్షకు నిరుద్యోగ అభ్యర్థులు ప్రిపేర్ అయ్యే సమయం తక్కువగా ఉందన్న నిరుద్యోగుల డిమాండ్ పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో నిరుద్యోగ, ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చలు సఫలం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసి మరల ఈ పరీక్ష డిసెంబర్ నెలలో నిర్వహించనున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ 2లో 783 ఉద్యోగాలకు గాను 5.51లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. పోస్టుల సంఖ్యను కూడా పెంచవలసిందిగా ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా మంగీలాల్ విజ్ఞప్తి చేశారు.

## ఐటిసి వావ్ సంస్థ ఆధ్వర్యంలో తడి పొడి చెత్త సేకరణ పై అవగాహన



**బూర్గంపాడు, జూలై 20, ప్రజాజ్యోతి** బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక లో గల పాత సారపాక కాలనీలో ఐటీసీ ఆర్థిక సహకారంతో ఈశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వావ్ సంస్థ ప్రతినిధి కాలనీలోని ప్రతి గృహాన్ని సందర్శించి తడి చెత్త,పొడి చెత్త గురించి వివరించడం జరిగింది.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి తెలియజేయడం జరిగింది.ఇంటి ముందు నీటి నిల్వలు లేకుండా చూడాలని,ఒకవేళ ఉండే పరిస్థితి ఏర్పడితే కిరోసిన్ వంటి ద్రావణాలు చల్లాలని తెలిపారు. తద్వారా డెంగ్యూ టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు.అంతేకాకుండా గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహానానికి సహకరించాలని గతంలో ఇచ్చిన చెత్త బుట్టలను పరిశీలించి తడి,పొడి చెత్తను వేరు చేయుట గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వావ్ సంస్థ కోఆర్డినేటర్ రోజా,సౌజన్య తదితరులు పాల్గొన్నారు .

# శిథిలావస్థలో వంతెన..

**-గ్రామస్తుల అవస్థలు**
**-పట్టించుకునేవారెవ్వరూ..!**



**టేకులపల్లి, జూలై 20, ప్రజాజ్యోతి:** మండలంలోని పెట్రాంచెలక వంతెన శిథిలావస్థలో ఉండడం వల్ల పెట్రాంచెలక గ్రామ ప్రజలు వర్షాలు కురవడం వల్ల తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు. గుండ్ల వాగు పొంగితే రాకపోకలకు అంతరాయం ఉంటుందని, వర్షాకాలంలో ఆరోగ్యం బాగాలేని వ్యక్తులు ఎవరైనా ఉంటే, హాస్పిటల్ కి వెళ్లాలన్న బీభత్సమైన వరదలు రావడం వల్ల అనారోగ్య బారిన ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని పెట్రాంచెలక గ్రామ ప్రజలు వాపోతున్నారు. అనారోగ్యమే కాకుండా మరి ఏ ఇతర అవసరాలకు వెళ్లాలన్న వెళ్లలేక నిరాశ్రయులుగా మిగిలిపోతున్నారు. కొన్ని సార్లు విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు వెళ్లకుండా కూడా ఆగిపోవడం వల్ల వారి బంగారు భవిష్యత్తు వరద మయంగా మారిపోతున్నారనే చెప్పొచ్చు. ఎవరు ఇలాంటి బాధలు పడకుండా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే, అధికారులు మా ఊరిని దృష్టిలో పెట్టుకొని వాగుపై ఎత్తిన వంతెన నిర్మాణం చేసి మా గ్రామం అభివృద్ధికి తోడ్పడాలని గ్రామస్తులు ఈసం శ్రీనివాస్, హనుమంతరావు, పెనక సూర్యనారాయణ, ప్రసాద్ రావు, ఈసం స్వామి, కుంజ లక్ష్మీనారాయణ, కన్నయ్య, చింత నాగేశ్వరరావు, బుచ్చి రాములు తదితరులు వేడుకుంటున్నారు.

## సింగరేణి ప్రమాద మృతులకు కార్మికుల సంతాపం



**మణుగూరు రూరల్, జూలై 20, ప్రజాజ్యోతి:** గోదావరిఖని ఆర్ జీ –3 పరిధిలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఓసిపి –2లో పంపు మరమ్మత్తులు నిర్వహిస్తున్న వారిపై ప్రమాదవశాత్తు ఆకస్మికంగా ఓబి బెంచ్ కూలి ఇరువురు కార్మికులు ఉప్పు వెంకటేశ్వర్లు వయస్సు 58 సంవత్సరాలు (ఫిట్టర్), గాదే విద్యాసాగర్ వయస్సు 50సంవత్సరాలు (జనరల్ మజ్దూర్) ప్రాణాలు కోల్పోయిన సంఘటనపై మణుగూరు ఏరియా కార్మిక సంఘాల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. శనివారం ఉదయం మణుగూరు ఓసి–2 లో మృతులకు సంతాప సూచకంగా జరిగిన సంతాప సభలో పలు కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు, కార్మికులు విధి నిర్వహణలో పొరపాటు చేస్తే ఎల్లో కార్డని రెడ్ కార్డ్ అని కార్మికులపై ఆంక్షల విధిస్తూ వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్న సింగరేణి సేఫ్టీ విభాగం అధికారులు ఓసి–2 లో ఓబి బెంచికూలి ఇరువురు కార్మికులు దుర్మరణం పాలైన ప్రమాద సంఘటనపై ఎవరిని బాధ్యుల్ని చేస్తారో చెప్పాలని వారు అధికారులను నిలదీశారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ప్రమాదాల నివారణకు తగు చర్యలు చేపట్టాలని ప్రమాదాలకు కార్మికుల్ని దోషులను చేసి క్రమశిక్షణ చర్యల బోనులో నిలబెట్టే ప్రయత్నాలు కాకుండా సింగరేణిలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రక్షణ విభాగం కఠినంగా వ్యవహరిస్తూనే రక్షణతో కూడిన ఉత్పత్తికి సమిష్టిగా పాటుపడితేనే ఉత్పత్తి లక్ష్యాలు సాధించగలమని అది మాత్రమే సింగరేణి సంస్థకు ఉద్యోగులకు శ్రీరామరక్ష అని అన్నారు, డిడిఎంఎస్ అధికారులు కూడా ప్రమాదం జరిగిన తర్వాత క్రమశిక్షణ కొరడా ఝులిపించటమే పనిగా పెట్టుకోకుండా ముందుగా గనులను వివిధ డిపార్ట్మెంట్ ను సందర్శించి ప్రమాదాల నివారణకు తగు సలహాలు సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత కూడా ఉందని వారు అభిప్రాయపడ్డారు, అనంతరం ప్రమాద సంఘటనలో మృతి చెందిన ఇరువురు కార్మికులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు,వారి కుటుంబాలకు న్యాయం చేయాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని కోరారు, గాయాల పాలైన ఇరువురు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ఈశ్వర్ (ఏఐటీయూసీ) వత్సవాయి కృష్ణంరాజు (ఐ ఎన్ టి యు సి) వి వెంకటరత్నం (సిఐటియు) నాయకులు, కార్మికులు కోడి రెక్కల శ్రీనివాస్, నయమత్ హుస్సేన్,బొర్రా వెంకటేశ్వర్లు, శంకర్,లక్ష్మణ్ రావు, రామ్మూర్తి, గుగులోత్ దశరథ్,సతీష్,భోగా రాయలింగు,మట్టపర్తి నాగరాజు,ఎండి అజ్గర్,భాగం రవి,సి హెచ్ శ్రీనివాస్, శ్రీధర్, రమణ, సుబ్బారావు, వెంకట్రావు, వాసులు, హనుమాన్ బాబు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి



**బూర్గంపాడు, జూలై 20, ప్రజాజ్యోతి** చెప్పిన సమయం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ,తెలిపిన విధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉంది. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగా చెప్పిన దాని కంటే ముందే రుణ మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు. కానీ చిత్తశుద్ధి ఉంటే అన్నీ సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించింది. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేక పోయారు.రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కష్టమైనా రుణమాఫీ చేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## జోరు వానలోను ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

**ముంపు కాలనీలలో అధికారులతో పర్యటనలు**
**అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ**



**భద్రాచలం, జూలై 20, ప్రజా జ్యోతి:** భద్రాచలం పట్టణంలో వర్షాకాలం వచ్చిందంటే చాలు ముఖ్యంగా రామాలయం ప్రాంతం ,అయ్యప్ప కాలనీ ,అశోక్ నగర్ కొత్త కాలనీ, సుభాష్ నగర్ కాలనీలో వాట్సప్ నీరుతో పాటు గోదావరి బ్యాక్ వాటర్ ద్వారా ఈ కాలనీలు ముంపుకు గురవుతుంటాయి. గతంలో ఈ నాలుగు కారనెలలో ఇళ్ళల్లో నీళ్లు చేరిన తర్వాత, అధికారులు పర్యటించి వీరిని పునరావస కాలనీలకు తరలించడం చేసేవారు. నేడు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గోదావరి వరదలు రాకముందే వర్షాలు పడుతున్న సందర్భంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజ సమస్యలు ఉన్నాయని తెలిసి గత మూడు రోజులుగా జోరు వానలో సైతం ప్రతి కాలనీ తిరిగి, కాలనీలలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి అధికారులు పరిష్కరించాలని ఆదేశిస్తున్నారు .ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే స్పందించి అధికారులు ఆదేశించడం పట్ల ప్రజలు కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శనివారం నాడు అశోక్ నగర్ కొత్త కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆ కాలనీలో డ్రైనేజ్ సమస్యలు బాగా ఉన్నాయని, కరెంటు పోల్స్ లేక వీధి దీపాలు లేక ఇబ్బందులు బాగా ఉన్నాయని తెలియజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులకు వారి సమస్యలను తెలిపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్ కొండిశెట్టి కృష్ణమూర్తి, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, మామిడి పుల్లారావు, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, ఒగ్గే రమణా, యూత్ నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, పుల్లగిరి నాగేంద్ర, బెతంపుడి భరత్, పిట్టల రాజు, జమిర్ మహిళ నాయకురాలు సాయి కుమారి, పిట్టల లక్ష్మి కాంతం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి : ఐటీడీఏ పిఓ





*భద్రాచలం, జూలై 20(ప్రజాజ్యోతి)*

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికారమైన ఆహారము మరియు అన్ని రకాల మౌలిక వసతులు సమకూరే విధంగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేయుచున్న ప్రధానోపాధ్యాయులతో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాలు మరియు నాణ్యమైన విద్యపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నేను ఆకస్మిక తనిఖీలు చేసిన చోట విద్యార్థుల యొక్క స్టడీ పరంగా చాలా లోపాలు కనిపించాయని మునుముందు అటువంటి సమస్యలు రాకుండా చూడాలని, విద్యార్థినీ విద్యార్థులకు మాత్రం తప్పనిసరిగా మెనూ ప్రకారం భోజనము అందించాలని దాంతో పాటు ఉదయము, సాయంత్రము ఇద్దరు ఉపాధ్యాయులతో ప్రత్యేకమైన తరగతులు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు సమకూర్చామని మైనర్ రిపేర్లు చేయించామని, మేజర్ రిపేర్లు ముందుగా బాలికల పాఠశాలలకు కాంపౌండ్ వాల్, చేతులు మంచినీటి ట్యాంకులు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని పాఠశాలల్లో భోజనము మంచినీరు నాణ్యమైన విద్య తప్పనిసరిగా అందేలా చూడాలని అన్నారు. త్వరలో ఏఈలను పంపించి మేజర్ రిపేర్లు ఎక్కడెక్కడ ఉన్నాయో నివేదికలు తెప్పించుకుని పనులు ప్రారంభిస్తామని, పనులు చేసేటప్పుడు హెచ్ ఎం లు దగ్గర ఉండి పనులు చేయించుకోవాలని అన్నారు. కొన్నిచోట్ల పిల్లలకు ఒక బెడ్ పై ఇద్దరిని పడుకోబెడుతున్నారని టీచర్లకు స్టాప్ కి అదనంగా రూములు కేటాయించుకున్నారని కానీ పిల్లలకు మాత్రం తప్పనిసరిగా బెడ్లపైన పడుకోవాలని ఆయన అన్నారు. పాఠశాలల్లో పిల్లల చేత పనులు చేయించుకుంటున్నారని వార్తా కథనాలు వస్తున్నాయని అందుకు హెచ్ఎంలు కానీ ఉపాధ్యాయులు కానీ పాఠశాలలో పనిచేసే సిబ్బంది చేసే పనులు చేయించుకోవాలని పిల్లల చేత మాత్రం పనులు చేయించకూడదని ఆయన అన్నారు. పిల్లలు వాష్ రూమ్ పోయి వచ్చిన తర్వాత తప్పనిసరిగా శుభ్రం చేయించుకునే విధంగా పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని ప్రతి వాష్ రూమ్ లో బకెట్లు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కొన్ని పాఠశాలల్లో ఫుడ్ కు సంబంధించి హెల్త్ కు సంబంధించి తొమ్మిదవ తరగతి పిల్లలకు లీడర్లుగా నియమించారని కానీ పిల్లల సంఖ్యను బట్టి ఎంతవరకు పిల్లలకు భోజనము అందిస్తున్నది పిల్లలకు పూర్తిగా అవగాహన ఉండాలని, త్వరలో ఆ పిల్లలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని అన్నారు. జిసిసి వారు సరఫరా చేసే వస్తువులనే గుడ్లు గాని కూరగాయలు గాని ఇతర పండ్లు గాని పిల్లలకు అందించాలని హెచ్ఎంలు మాత్రం బయట నుంచి కొనుగోలు చేయకూడదని, తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేయాలంటే ఏటిడిఓ దృష్టికి తీసుకొని పోవాలని అన్నారు. పిల్లల చదువు విషయంలో మాత్రం హెచ్ఎంలు అశ్రద్ధ చేయకూడదని పిల్లలందరూ ఇంగ్లీషులో మాట్లాడగల గాలని, కొన్నిచోట్ల పదవ తరగతి పిల్లలు చరిత్ర గురించి చెప్పలేకపోతున్నారని, పిల్లలలో నైపుణ్యాలు వెలికి తీసి సంబంధిత హెచ్ఎంలు సబ్జెక్ట్ టీచర్లను కూర్చోబెట్టుకొని పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి మంచి విద్యార్థి అందించేలా చూడాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లలు ఎక్కాలు చదివేలా నాలుగో తరగతి పిల్లలు కూడికలు తీసివేతలు ఐదవ తరగతి పిల్లలు గుణకారాలు బాగా ఆహారాలు చేసేలా వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దాలని అన్నారు. పాఠశాలల్లోని లైబ్రరీలు కంప్యూటర్ రూములు, సైన్స్ ల్యాబ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని, అలాగే పాఠశాలల్లో పరిశుభ్రత పాటించాలని అన్నారు. హాస్టల్ వార్డెన్లు తప్పనిసరిగా పిల్లలతోటే ఉండి పిల్లలకు సరియైన ఆహారం అందుతున్నది లేనిది చూడాలని అన్నారు. అనంతరం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివిన పిల్లలకు వారు బాగా చదివి భవిష్యత్తులో ఏం హోదా కోరుకుంటారో అనే సబ్జెక్టుపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత హెచ్ఎం లకు వివరించారు. అనంతరం ప్రాజెక్టు అధికారిని శాలువాలతో హెచ్ఎంలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ఏసీఎంఓ రమణయ్య ఏటిడిఓ నరసింహారావు వివిధ పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాల అమలుకై ఆదివాసి యువకులు పోరాటాలకి సిద్ధం కావాలి





*దుమ్ముగూడెం, జూలై 20(ప్రజాజ్యోతి)*

శనివారం నాడు నడికుడి పంచాయతీ పరిధిలో వివిఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివాసి సంఘాల కార్యాచరణ వేదిక సమావేశం ఏర్పాటు చేశారు. కనితి రాముడు అధ్యక్ష తనలో ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఏజెన్సీ చట్టాలకు (పీసా చట్టం 1/70 చట్టం)ఆదివాసీల హక్కులకు భంగం కలిగే ప్రమాదం పొంచి ఉన్నదని ఇప్పటికైనా విద్యావంతులైన ఆదివాసి యువతి యువకులు మేధావులు కాపాడే దిశగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలని వాపోయారు. అరకొర చదువులు చదువుకొని ఆదివాసులు జీవో నెంబర్ 3 ద్వారా ఉద్యోగాలు పొందుతావుంటే ఆదివాసుల అభివృద్ధిని చూసి ఓర్వలేక గిరిజనేతరుడైన చేబ్రో లీలా ప్రసాద్ కుట్ర పని జీవో నెంబర్ మూడు ను కొట్టు వేయించే ప్రయత్నాలు సాగాయని, మనకు ఉన్న చట్టాలను ఒక్కొకటిగా ఇలాంటి దుర్మార్గులు పుట్టుకొచ్చి మనకున్న జీవో లను మనకు తెలియకుండానే రాజకీయ గిరిజనేతర్ల నాయకులతో కుమ్మక్కై ఆదివాసుల ఎంగిలి కూడుకు ఆశపడి మన చట్టాలకు హక్కులకు గండి కొడుతూ కొట్టి వేయించే పరిస్థితి చేస్తే కొందరికి గిరిజనేతరుల చేతి కింద బానిసత్వంగా బ్రతకాల్సిన పరిస్థితి ఉంటుందని అదేవిధంగా ఏజెన్సీ మండల వ్యాప్తంగా పనిచేస్తున్న అధికారులు కూడా గిరిజనేతరుల తొత్తులుగా పనిచేస్తున్నారని ఇది ప్రతి ఒక్క ఆదివాసి గమనించాలని సూచన ఇచ్చారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దు కోవాలని కనుక భారత రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ ప్రాంత వాసులకు కల్పించిన మన చట్టాలను హక్కులను కాపాడుకునే దిశగా ఆలోచన చేయాలని వాపోయారు అందుకని ఆగస్టు 9న జరగబోయే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ఏకతాటిపై ప్రణాళిక సిద్ధం చేసి ఆదివాసి ప్రజానిక మండల వ్యాప్తంగా కదలాలన్నారు. ఈనెల 25వ తారీకు నుండి మండల వ్యాప్తంగా ఆదివాసి గూడాలలో ప్రచార కార్యక్రమాన్ని ప్రచార కమిటీ ద్వారా నిర్వహించి ఆగస్టు ఎనిమిదో తారీకు వరకు గూడాలలో వారోత్సవాలు జరుపుతూ ఆగస్టు 9న కేంద్రబిందువైన దుమ్ముగూడెం మండలం లక్ష్మీనాగారంలో ఆదివాసి ప్రజానీకంతో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసీల చట్టాలను హక్కులను రిజర్వేషన్ ఫలాలను పూర్తి స్థాయిలో అడవి బిడ్డలకు అందించి న్యాయం చేసే దిశగా ప్రభుత్వాలు చేయాలని అందరూ ఏకమై ఘనంగా జరుపుకోవాలని ఆదివాసి ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ ఈ యొక్క కార్యక్రమానికి ఆదివాసి నాయకులు పిలుపునివ్వడం అయినది. ఈ యొక్క సమావేశ కార్యక్రమాలను పాల్గొన్న ఆదివాసి నాయకులు కొమరం దామోదరావు సోయం కామరాజ్ ముర్రం వీరభద్రం కుంజా శ్రీనివాస్ తెల్లం సీతమ్మ జడ్పిటిసి రేసు లక్ష్మి ఎంపీటీసీ సోంది మల్లు దొర తునికి కామేష్ కల్లూరి ప్రసాద్ వరస చిన్నారావు మరియు మండలంలో వివిధ గ్రామాల ఆదివాసి యువత ప్రజలు సంఘాల కార్యకర్తలు పాల్గొనడం అయినది.

## ఐటిడిఏ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు



*భద్రాచలం, జూలై 20, ప్రజాజ్యోతి:*

భద్రాచలంలోని గోదావరి వరదలు అంతకంతకు పెరుగుతున్నందున వరద ముంపునకు గురి అయ్యే ప్రాంతాలలోనీ సమస్యలు తెలియజేయడానికి ఐటీడీఏ కార్యాలయంలో భారీ వర్షాలు, వరదలు 2024 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన గ్రామాలలోని వరద ముంపునకు గురి అయ్యే ప్రజలు ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని అలాగే గ్రామాలలోని ఎవరైనా ప్రజలు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం 7995268352, సబ్ కలెక్టర్ కార్యాలయం 08743-232444, మరియు 7981219425 వరదల కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే

*కొత్తగూడెం, జులై 20, ప్రజాజ్యోతి:*

జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఇకపై ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ప్రజలు తమ సమస్యలను తెలుపుకునేందుకు వీలుగా "గ్రీవెన్స్ డే" ను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు .కావున ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా తెలుపుకోవడానికి ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అందుబాటులో ఉండనున్నారు.

## జూలై 28 నుండి మావోయిస్టు సంస్మరణ వారోత్సవాలు

### గడిచిన ఏడాదిలో 194 మంది అమరులయ్యారు. మావోయిస్టు పార్టీ భద్రాద్రి-అల్లూరి జిల్లాల కార్యదర్శి ఆజాద్.




*భద్రాచలం, జూలై 20, ప్రజాజ్యోతి:*

జూలై 28 నుండి ఆగస్ట్ 3 వరకు అమర వీరుల సంస్మరణ వారోత్స వాలు జరుపుకోవాలని భద్రాద్రి-అల్లూరి జిల్లాల డివిజన్ కార్యదర్శి ఆజాద్ శనివారం విడుదల చేసిన లేఖలో పిలుపునిచ్చారు. మన దేశంలో నక్సల్ బరీ సాయుద రైతు బాటు నుండి నేటి వరకు నూతన ప్రజాస్వామిక విప్లవం కొరకు గత 50 సంవత్సరాలుగా ప్రజా యుద్ధం సాగుతోందని తెలిపారు. ఈ ఉద్యమంలో చారుమజుందార్, కన్హాయ్ చటర్జీ వంటి నేతలు అనరులయ్యారన్నారు. వీరిని స్పూర్తిగా తీసుకొని విప్లవోద్యమంలో అనేకమంది ప్రాణాలు వదిలారన్నారు. గడిచిన ఏడాది కాలంగా 194 మంది మావోయిస్టులు ప్రభుత్వ ప్రతిఘాతక చర్యలలో అమరులయ్యారని ప్రకటించారు.వీరిని స్మరించుకుంటూ జూలై 28 నుండి గ్రామగ్రామాన సంస్మరణ సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. అమర వీరుల విలువలు ఆదర్శాలను, త్యాగాలను అలవర్చుకుందామని, నక్సల్ బరీ ప్రజా ఉద్యమ బాటే దేశ విముక్తికి బాట అని ఆజాద్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రుణమాఫీ జాబితాలో మేమెందుకు లేమంటూ రైతులు ఆవేదన

*ఆళ్ళపల్లి, జులై 20, ప్రజాజ్యోతి:*

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ జాబితాలో తమ పేర్లు లేవంటూ, అర్హుల ఎంపికలో తప్పులు జరిగాయాంటు మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన రేసు వెంకన్న, యాసారపు బాబు, కాసబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. గత ప్రభుత్వల హయాంలో మూడు దపాలా రుణమాఫీ ప్రక్రియలో తమ రుణం మాఫీ పొందామని, కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో తమ పేర్లు రాలేదని ఇచ్చిన రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పెద్దవాగు వరద ఉధృతిని పరిశీలించిన తహసిల్దార్ స్వాతి బిందు



*జూలూరుపాడు, జులై 20, ప్రజాజ్యోతి :*

మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు వాగులు వంకలు ఒప్పొంగి ప్రవహిస్తూ ఉండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి మండలంలోని తుమ్మల వాగు పై వరద ప్రవహిస్తుండడంతో బేతాలపాడు మరియు నర్సాపురం మార్గాలలో రాకపోకలు నిలిచిపోయాయి. పెద్ద వాగు వద్ద వరద ఉధృతిని జూలూరుపాడు తహసీల్దార్ స్వాతి బిందు పరిశీలించారు. వాగు వద్ద వరద ఉధృతి పెరుగుతుండడంతో ఎవరు వాగు దాటే ప్రయత్నం చేపల వేటకు వెళ్లవద్దని అన్నారు. మరో రెండు రోజులు వర్షాలు పడే అవకాశం ఉంది కనుక మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తుమ్మల వాగు వద్ద పోలీసులు బారికేడ్లు పెట్టీ ఎవరు వాగు దాటే ప్రయత్నం చేయకుండా చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ , గిర్దావర్ తిరుపతిరావు కానిస్టేబుల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## వాగు నీట మునిగి ఎద్దు మృతి..

*ఆళ్లపల్లి, జూలై 20, ప్రజాజ్యోతి:*

మండల పరిధిలోని అనంతోగు గ్రామానికి చెందిన గొగ్గెల సమ్మయ్య చెందిన సుమారు 40,000 వేల విలువగల ఎద్దు కిన్నెరసాని వాగులో నీట మునిగి మృతి చెందింది. సమ్మయ్య రోజువారీగా వాగు వద్దున మేత మేయడం కోసం ఉదయం కొయ్యకి కట్టేసి ఇంటికి వచ్చి సాయంత్రం సమయంలో ఇంటికి తోలుకొద్దామని వెళ్లి ఎద్దును ఇప్పి తీసుకొచ్చే క్రమంలో ఎద్దు మెడలో తాడు ఉన్నది రైతు గమనించకపోవడంతో వాగు దాటే క్రమంలో వంతెన పిల్లర్స్ కు తాడు చిక్కుకొని నీట మునిగి మృతి చెందిందని బాధిత రైతు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## దెబ్బతిన్న పొలాలను పరిశీలించిన ఏవో



*పాల్వంచ, జూలై 20, ప్రజాజ్యోతి :*

పాల్వంచ మండల పరిధిలోని నాగారం, నారాయణరావు పేట, సంగెం, దంతెలబొర, గంగాదేవి గుప్ప గ్రామాలలో పాల్వంచ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శంభో శంకర శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి అక్కడి రైతులకు వారు పలు సూచనలు చేశారు.

## 108 వాహనంలో ప్రసవం... తల్లి బిడ్డ క్షేమం

*జూలూరుపాడు, జులై 20, ప్రజాజ్యోతి :*



108 అంబులెన్స్ వాహనంలో గర్భిణీ ప్రసవంచి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన ఘటన శనివారం జూలూరుపాడు మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన దొడ్డ మానస కు నెలలు నిండడంతో శనివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. దీంతో మొద్దులగూడెం గ్రామంలోని గర్భిణి ఇంటికి వెళ్లిన 108 వాహన సిబ్బంది గర్భిణీని వాహనంలో జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మానస కు పురిటి నొప్పులు అధికం కావడంతో వాహనాన్ని ఆపిన 108 సిబ్బంది ఈఎంటి రవి , ఆశా వర్కర్ విజయ సహాయంతో అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం చేశారు. దీంతో గర్భిణీ మానస పండంటి మడబిడ్డకు జన్మనిచ్చింది తల్లి బిడ్డను జూలూరుపాడు లోని సిహెచ్ సి ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు తల్లి బిడ్డను పరిశీలించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని తెలిపారు. సమయస్ఫూర్తితో గర్భిణీకి సుఖప్రసవం చేసిన 108 సిబ్బంది ఈఎంటి రవి నీ గర్భిణీ కుటుంబ సభ్యులతో పాటు ఆసుపత్రి వైద్యులు అభినందించారు.

# వరద జాగ్రత్తలు పాటించాలి : పొదెం వీరయ్య

### చైర్మన్ – తెలంగాణ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అభివృద్ధి కార్పొరేషన్



*భద్రాచలం, జూలై 20, ప్రజాజ్యోతి:*

గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట స్లూయిస్ లను పటిష్టంగా ఉంచాలని, మోటార్లు, ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం గోదారి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఆయా గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వివిధ టాబ్లెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లను కూడా అయప్రాంతాల్లో ఉంచాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా పశువులను గోదావరి దాటించవద్దని, మనుషులు కూడా వాగులు, వంకలు దాటవద్దని, చేపలు పట్టడానికి వెళ్లడం, ఈత కొట్టడం తదితర వాటిని ఆపివేయాలని, గోదావరి పొంగుతున్న నేపథ్యంలో తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతటి పెద్ద వరదలు వచ్చినా, ప్రజలను అన్ని విధాల ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరు కూడా బయోందనులకు గురికావలసిన అవసరం లేదన్నారు.

# ఆసుపత్రి సిబ్బంది బదిలీ ప్రక్రియ నిలిపివేయాలి

### ప్రభుత్వ వైద్యుల కొరతపై స్థానిక శాసనసభ్యులు స్పందించాలి.

### సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు..

*భద్రాచలం, జూలై 20, ప్రజాజ్యోతి:*



ఒకవైపు సరిపోను వైద్యులు వైద్య సిబ్బంది లేక ఏజెన్సీ ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేసే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక చందర్రావు భవనంలో జరిగిన సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సమావేశంలో మచ్చ మాట్లాడుతూ గత మూడేళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత వేధిస్తుందని ఆ ఫలితంగా ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందరిని ద్రాక్షలా మారిందని విమర్శించారు. ఒకవైపు వర్షాలు వరదలు ప్రారంభమై ఏజెన్సీ వ్యాప్తంగా విష జ్వరాలు ప్రభలుతున్న తరుణంలో భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ఇతర ప్రాంతాల నుండి వైద్య నిపుణులు రప్పించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల్సిన ప్రభుత్వం ఉన్న వైద్యులను కూడా బదిలీ చేయటం దుర్మార్గమైన చర్యని అన్నారు. బదిలీలలో భాగంగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి నుండి 12 మంది నర్సింగ్ సిబ్బంది వెళ్లిపోతే కేవలం ఒక్కరే భద్రాచలానికి వచ్చేందుకు సుముకతం చూపటం అంటే ఏజెన్సీ వైద్యంపై నీలి నీడల కమ్ముకుంటున్నాయి అన్న విషయం స్పష్టం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆసుపత్రి సిబ్బంది బదిలీలపై స్థానిక శాసనసభ్యులు స్పందించాలి..**

నాలుగు రాష్ట్రాలకు కేంద్రముగా ఉన్నటువంటి భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించకుండా ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేస్తుంటే స్థానిక శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని మచ్చ ఆరోపించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ చైర్మన్ గా ఉన్న శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఈ విషయంపై జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో వైద్యులను వైద్య సిబ్బందిని నియమించేందుకు రాష్ట్ర మంత్రులతో మాట్లాడి ప్రభుత్వ వైద్యాన్ని గాడిలో పెట్టాలని కోరారు. 30 పైగా వైద్య పోస్టులు 35 నర్సింగ్ పోస్టులు ఖాళీలు ఉన్న ప్రభుత్వం వాటిని భర్తీ చేయకుండా ఉన్న సిబ్బందిని కూడా బదిలీ చేస్తే 200 పడకల సామర్థ్యం గల ప్రభుత్వ ఆసుపత్రి ఉన్న ప్రయోజనం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ వరప్రదాయనిగా ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజాప్రతినిధులపై ఉందని అవసరమైతే అఖిలపక్ష పార్టీలను కలుపుకొని పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్య సిబ్బందిని నియమించేందుకు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని మచ్చ కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం గంగా బండారు శరత్ బాబు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ నాదెండ్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం తీవ్రంగా నష్టపోయింది..

### త్వరితగతిన నష్ట పరిహారం చెల్లించాలి...

### రంగా కిరణ్ బిజెపి జిల్లా అధ్యక్షుడు..

*అశ్వారావు పేట, జూలై 20, ప్రజాజ్యోతి:*



భారీవర్షాలకు వరద ఉధృతి పెరగడం పెద్దవాగు ప్రాజెక్టు ఆనకట్ట కొట్టుకుపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరగా వారికి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ అన్నారు. శనివారం బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో



కలిసి పెద్దవాగు ప్రాజెక్టు వరద ముంపు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక రైతులతో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిజెపి అగ్రనేత పొంగులేటి సుధాకర్ రెడ్డితో సెల్ ఫోన్ లో మాట్లాడించగా రైతులు వారి పరిస్థితిలను వివరించారు. రంగా కిరణ్ మాట్లాడుతూ ఒక్కసారిగా వరద ఉధృతి పెరగడం.. అధికారులు అంచనాలు తప్పడంవల్లే ఇంతటి పెను విపత్తు సంభవించిందని రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేసిందని వాటిని తొలగించి సాగు అనుకూలంగా చేసేందుకు ప్రభుత్వం రైతులకు సహకరించాలన్నారు. త్వరలోనే రాష్ట్ర నాయకులు ఈ ప్రాంతంలో పర్యటించి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వెంకటేశ్వర్లు, మాలోతు గాంధీ ,పలువురు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులను వెంటనే ఆదుకోవాలి..





### ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.. అధికారుల బాధ్యత రాహిత్యం వల్లే ఈ విపత్తు సంభవించింది... మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు..

**అశ్వారావు పేట, జూలై 20, ప్రజాజ్యోతి:**

అధికారుల బాధ్యతరాహిత్యం వల్లనే ఇంతటి సంభవించిందని అనేకమంది రైతులు సర్వస్వాన్ని కోల్పోయారని, పెదవాగు ప్రాజెక్టు వరద బాధితులను ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని వెంటనే ఆదుకోవాలని తక్షణ సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పెద్ద వాగు ప్రాజెక్టు పరిసర ప్రాంత గ్రామాల రైతులు, ప్రజలను కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982లో అప్పటి ముఖ్య మంత్రి జలగం వెంగళరావు ఈ ప్రాజెక్టు నిర్మించారని దీని పరిధిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 16 వేల ఎకరాల ఆయకట్టు సాగు అయ్యేదన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ప్రాజెక్టుతో పాటు తక్కువ ఆయకట్టు తెలంగాణకు మిగిలిందని ఎక్కువ ఆయకట్టు ఉన్న ప్రాంతం ఆంధ్రకి వెళ్లడంతో ఇరు ప్రభుత్వాలకు ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో ముందుచూపు లోపించిందన్నారు. ఇప్పటికైనా విను ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి వెంటనే ప్రాజెక్టుకు మరమ్మతులు చేపట్టాలని అనేకమంది రైతులు పొలాలలో పంట కోల్పోవడంతో పాటు ఇసుక మేటలు వేయడం వలన ఇప్పుడు పంట వేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. నష్టపోయిన వారికి తక్షణమే నష్ట పరిహారం అందిస్తూ వారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, కాసాని చంద్రమోహన్ పొట్ట రాజులు, సత్యవరపు సంపూర్ణ ,మోటూరి మోహన్ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంతో నిలువ నీడ లేకుండా చేశారు..





### రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి.. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు..

**అశ్వారావు పేట, జూలై 20, ప్రజాజ్యోతి:**

ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యం వల్లే ముంపు ప్రాంత ప్రజలకు నిలువ నీడ లేకుండా పోయిందని అశ్వారావు పేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మండిపడ్డారు. శనివారం భారీ వర్షాల వల్ల వరద పోటేత్తడంతో పెద్దవాగు ప్రాజెక్టు గండిపడి తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని, ముంపు గ్రామాల ప్రజల్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రభుత్వంగానీ అధికారులు గానీ స్పందించిన తీరు విచారకరమని ముందుగా జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఇంత నష్టం జరిగి ఉండేది కాదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసినట్లు ఈ సమస్యను కూడా వదలకుండా రైతంగానికి, ప్రజలకు తక్షణమే సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇల్లుకోల్పోయిన వారికి రూ.5లక్షలు ముంపు బారిన పడిన ప్రతి ఎకరానికి రూ. 50వేలు నష్టపరిహారం అందిస్తూ పశువులు, గొర్రెలు కోల్పోయిన వారికి కూడా పరిహారం అందేలా వెంటనే అధికారులతో అంచనా వేయించాలన్నారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం దేవుని దయని ఇప్పటికైనా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టు పురోగతిపై చర్చించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, నాయకులు మందపాటి రాజా మోహన్ రెడ్డి, చందా లక్ష్మీ నరసయ్య, నారం రాజశేఖర్, సత్యవరపు సంపూర్ణ ,చిప్పనపల్లి శ్రీను, తుంపటి రమేష్, పాషా పలురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ నిర్మించి, రోడ్లను వదిలేశారు : సిపిఎం



**జూలూరుపాడు, జులై 20, ప్రజాజ్యోతి**

గత వారం పదిరోజులుగా ఏడా తెరప లేకుండా కురుస్తున్న వర్షాలకు రోడ్లు ఎన్ని జలమయం అయ్యాయని వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు బానోత్ మధు డిమాండ్ చేశారు . శనివారం రామచంద్ర పురం లోను డబుల్ బెడ్ రూమ్ కాలనీ లోని రోడ్డు లు మొత్తం వర్షపు నీళ్ల తోటి నిండి చెరువులను తలపిస్తున్నాయని అన్నారు, గత ఐదు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించారు, గత వారం రోజులు గా ఏడా తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణం గా అంతర్గత రోడ్ లు సక్రమంగా లేకపోవడం అదేవిదంగా సైడ్ డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం తో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ని ప్రజలు బయటకు రాలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు , కనీసం ఇంటి నుండి తమ నిత్యావసర ల కోసం బయటకు రావాలంటే ఎక్కడ ఏమోందో తెలియక ముసలి వాళ్లు మహిళలు ప్రజలు బయటకు రావాలంటేనే బయపడుతున్నారని కనీసం పారిశుధ్యం పనులు కూడా చేయించకపోవడం పంచాయితీ అధికారులు, స్పెషల్ అధికారులు గ్రామాలల్లో పర్యటనలు చేయకపోవడం దురదృష్టకారం అని, పంచాయితీ లో పరిపాలన పడకేసిందని అన్నారు ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్ల మల్ల చందర్ రావు ,పద్దం సుగుణ, గుండేపూడి శాఖ కార్యదర్శి ఇల్లంగి సీతారాములు, ఈసం నరసింహా రావు, తాటి ఇందిరా, ముక్తి లక్ష్మీ, ముక్తి రాజులు, బాసు, గోపాల్ జరా మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల అకాల మరణం ప్రజాఉద్యమానికి తీరని లోటు..

### రాయల ఆశయ సాధనకు ఉద్యమిద్దాం: కెచ్చల రంగారెడ్డి..



**ములకలపల్లి, జూలై 20, ప్రజాజ్యోతి:**

కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్లవ ఉద్యమం లో 50 ఏళ్లుగా ప్రజల కోసం ఎనలేని త్యాగం చేసారని, ఆయన అకాల మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షంలు అన్నారు. శనివారం మండల పరిధిలోని జగన్నాధ పురం లో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభకు వారు హాజరై, రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ బాల్యం నుంచే విప్లవోద్యమం లో కొనసాగి ఎన్నో ఉద్యామాలు నిర్వహించారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో పార్టీ కోసం రహస్య జీవితం గడిపి,ఏజన్సీలో పోడు భూములకోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన నమ్మిన సిద్ధాంతాల కోసం ఆశయాల సాధనకు ప్రజలు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ల పూడి రాము, నుపా భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్, నిమ్మల రాంబాబు, దుర్గమ్మ, డివిజన్ నాయకులు కొరసా రామ కృష్ణ, గోనెల రమేష్, పునేం రమేష్, పాత గంగారం ఎంపిటిసి మడకం విజయ ఎర్రగొర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అమ్మా మాట అంగన్వాడి బాట

## పిల్లలకు అక్షరాభ్యాసం , మొక్కలు నాటిన అంగన్వాడీ టీచర్స్



**జూలూరుపాడు, జులై 20, ప్రజాజ్యోతి**

మండల వ్యాప్తంగా వారం రోజులపాటు చేపట్టిన 'అమ్మ మాట–అంగన్వాడీ బాట' కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈనెల 15 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తూ ఐదేళ్లలో ఒక పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా బేతలపాడు గ్రామపంచాయతీ రాచబండ్ల కోయ్యగూడెం అంగన్వాడీ కేంద్రం లో శనివారం పాలకొల్లు సెక్టర్ టీచర్లు ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ బాలింతలను అంగన్వాడీ కేంద్రానికి వచ్చి వేడివేడి భోజనం చేయడం వల్ల, కడుపులోని ఉన్న బిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుందని వివరించారు, అంగన్వాడి టీచర్లు వీధిలో ర్యాలీ తీస్తూ రెండున్నర సంవత్సరాల పిల్లలను గుర్తించి వాళ్ళ ఇళ్లను సందర్శించి పిల్లలను నమోదు చేసి అంగన్వాడీ లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ,అనంతరం అంగన్వాడి టీచర్స్ మొక్కలు నాటారు . అంగన్వాడీ టీచర్లు విద్య, సుజాత, రమాదేవి, మని, రుద్ర, బేబీ, మణి, రుక్మిణి, ఆశ వర్కర్ , గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

